397) ప్రతాపనాట/అఠాణ

*************************************************************************************************************

**శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు ( ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)**

***Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)***

*************************************************************************************************************

ప|| ఏమని నుతించవచ్చు నితని రూపము | భీమవిక్రము డీతడు పెద్దహనుమంతుడు ||

చ|| వొక్క అంగచాచినాడు వొగి దూర్పు బడమర | భుజాలుబ్బించె దక్షిణోత్తరాలు నిండ |
మిక్కిలి బ్రహ్మలోకము మీరను శిరసెత్తెను | పిక్కటిల్లుమహిమతో బెద్దహనుమంతుడు ||

చ|| వేడుక వాల మాకాశవీధిలో బెంచినాడు | యేడుజలధులు చేసె నిదే మోకాళ్ళబంటి |
వోడక పిడికిలించి వుగ్రదైత్యులతలలు | బేడలుగా జేసినాడు పెద్దహనుమంతుడు ||

చ|| జళిపించి వలకేలు సకలము నెత్తె | కులగిరులు తనతొడలసందినే యడచె |
బలువుడు శ్రీవేంకటపతిబంటు మతంగాద్రి | బిలమువాత నున్నాడు పెద్దహనుమంతుడు ||